# మహాసభకు తరలిరావాలి

- కేసీఆర్ హయాంలోనే సమన్యాయం
- కాంగ్రెస్ పాలనలో అగమ్య గోచరం
- ప్రతి బస్తీ నుంచి భారీగా బయలుదేరుదాం
- వరంగల్ రజతోత్సవ సభపై పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ నేతల దిశా నిర్దేశం

కంటోన్మెంట్, ఏప్రిల్ 15: వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రతిబస్తీ నుంచి ప్రజలు తరలిరావాలని నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు కోరారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రైతులు, మహిళలు, వృద్ధులు వివిధ రంగాల వారు సంతోషంగా జీవనం సాగించారని చెప్పారు. రైతుబంధు, ఉచిత విద్యుత్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, గురుకులాల ఏర్పాటు, దళితబంధు కార్యక్రమాలు ప్రజలకు మేలు చేశాయని తెలిపారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత రైతులు, ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారు 16 నెలల్లో కేవలం 6 వేల ఉద్యోగాలిచ్చి 57 వేలు భర్తీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో జారీ చేసిన ఉద్యోగాలకే నియామక పత్రాలు ఇచ్చిందని విమర్శించారు.

### గులాబీ జెండానే దిక్సూచి..



కాంగ్రెస్ పాలనలో ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా మారాయి. కాంగ్రెస్‌కు ఎందుకు ఓట్లు వేశామని బాధపడుతున్నారు. ఆరు గ్యారెంటీలు, మోసపు వాగ్ధానాలతో అధికారంలోకి వస్తే, ప్రజలు ఏం కోల్పోయారో ఇప్పుడు వారికి అర్థమవుతున్నది. మాకు గులాబీ జెండానే దిక్సూచి అని, కేసీఆరే మా అండ అనే స్థాయికి వచ్చారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బస్తీ, వార్డుల వారీగా ప్రజలు తరలిరావాలి.

**– జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు**

### కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష..



పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ప్రజల ఆశ్వీరాదంతో రెండుసార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అగ్రభాగంలో నిలిపారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చారు. కానీ కాంగ్రెస్ 16 నెలల్లోనే తెలంగాణను కుదేలు చేసింది. వ్యవసాయ రంగం అస్తవ్యస్తమైంది. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలి. ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభను తరలిరావాలి.

**– మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే, మల్కాజిగిరి**

### పూర్వ వైభవం కోసం కృషి చేయాలి..



కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అడ్డ. వచ్చే సార్వత్రిక ఎన్నికలలోపు పార్టీని మరింత బలోపేతం చేయాలి. రజతోత్సవ సభతోపాటు కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలి. స్థానికంగా వస్తున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేయాలి. కాంగ్రెస్ చేసిన మోసపు హామీలను ప్రజలకు వివరించాలి. అధికారంలో లేనప్పుడే 20లక్షల మందితో సభ పెట్టిన ఘనత బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు ఉన్నది. 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త పని చేయాలి.

**– గజ్జెల నగేష్, మాజీ చైర్మన్, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్**

### బీసీఏ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: బీసీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సు రెండో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, మొదటి సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలను వచ్చే నెల 1వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

### పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్ష తేదీలు ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని పీజీ కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్‌టైం బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

### బీఈ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ బీఈ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (సీబీసీఎస్) ఏఐసీటీఈ కోర్సులు, బీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను www. osmania.ac. inలో చూసుకోవాలని సూచించారు.

### మోటార్లు బిగిస్తే చర్యలు

ఉస్మానియా యూనివర్సిటీ: నల్లాకు నేరుగా మోటార్లు బిగిస్తే చర్యలు తీసుకుంటామని జలమండలి అధికారులు స్పష్టం చేశారు. తార్నాక డివిజన్లోని గోకుల్‌నగర్, నాగార్జుననగర్‌లో నల్లాకు మోటార్లు బిగించిన వారిని గుర్తించిన అధికారులు మోటార్లు సీజ్ చేసి, వారికి రూ.5000 చొప్పున జరిమానా విధించారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కిడ్నీ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



శిబిరంలో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

అమీర్‌పేట్, ఏప్రిల్ 15: క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వయోధికులు దీర్ఘకాల మూత్రపిండాల వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఏఐఎన్యూ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సుజీత్రెడ్డి అన్నారు. మంగళవారం ఎస్ఆర్నగర్లో లోని వయోధికుల మండలి కార్యాలయంలో ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో థైరాయిడ్ (టీఎస్‌హెచ్), బీపీ, రాండమ్ షుగర్, బీఎంఐ, యూరిన్ ప్రోటీమ్, సీరం క్రియాటిన్ పరీక్షలు నిర్వహించారు. మండలి అధ్యక్షులు బీపీ దూబే నేతృత్వంలో శిబిరంలో దాదాపు 150 మందికి పైగా వయాధికులు తమ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వయోధికులతో కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సుజీత్రెడ్డి ప్రత్యేకంగా సమావేశమై వారికి దీర్ఘకాల మూత్ర పిండాల సమస్యలను ఎదుర్కొనేందుకు తగిన సూచనలు చేశారు. సమతుల్యమైన ఆహారం, వ్యాయామాలు, ధ్యానం, వంటి వాటితో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రాథమిక స్థాయిలోనే మూత్ర పిండాల సమస్యలను గుర్తిస్తే, చికిత్స సులువుగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండలి సలహాదారు మాణిక్‌రావు పాటిల్, ప్రధాన కార్యదర్శి కృష్ణదేవ్ గౌడ్ మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ

ముషీరాబాద్, ఏప్రిల్ 15: త్యాగరాయ గాన సభ ఆధ్వర్యంలో ప్రముఖ కవి జయ సూర్య రచించిన అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశ్రీ, ఆచార్య కొలకలూరి ఇనాక్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. అంబేద్కర్ విధానం మూలంగానే నేటికి రిజర్వేషన్లు అమలవుతున్నాయని, రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భవాని శ్రీనివాస్, జయ సూర్య, కె.సుధాకర్ పాల్గొన్నారు.




అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పద్మశ్రీ కొలకలూరి ఇనాక్

## బోయిగూడలో అయ్యప్ప పడి పూజ



అయ్యప్ప పడి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 15: అయ్యప్ప జయంతి సందర్భంగా మణికంఠ బ్రదర్స్ ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్ కె.హేమలత, బీఆర్ఎస్ నాయకులు తలసాని రవీందర్ యాదవ్ (స్కైలాబ్), గోల్డ్ మాన్ దర్గా శ్రావణ్, జీహెచ్ఎంసీ నార్త్ జోన్ మాజీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. నిర్వాహకులు నర్సింగ్‌రావు, వినోద్ కుమార్, మనీష్ కుమారులను వారు అభినందించారు. నీలకంఠ భజన మండలి చేసిన అయ్యప్ప స్వామి భజనలు అందరిని ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తాయి.

## కంటోన్మెంట్‌కు ప్రత్యేక నిధులు కేటాయించండి



రవాణా శాఖ మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

బొల్లారం, ఏప్రిల్ 15: కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న సామాజిక భవన నిర్మాణాలను పూర్తి చేయాలని, అలాగే కొత్త నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. అదే విధంగా మహిళా భవనాలు ఏర్పాటు, ప్రజల ఆరోగ్యం కోసం పచ్చదనంతో కూడా ఓపెన్ జిమ్ తో పాటు వాకింగ్ ట్రాక్స్ , పిల్లలకు క్రీడా పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. శ్మశానవాటిక లను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాల్సిందిగా కోరినట్లు తెలిపారు.



స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ జన్మదినం సందర్భంగా ఓయూలో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్వీ, ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో భారీ ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేశారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ఆంజనేయగౌడ్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. జాతీయస్థాయిలో వివిధ ఫెలోషిప్లు సాధించిన వర్సిటీ విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. విద్యార్థి నాయకులు గౌనింటి వినోద్ కుమార్, జంగయ్య, చక్రవర్తి నాగరాజు, వెంకటేశ్, అంజి, అనిల్, అశోక్, రాము, లాలు, నవీన్, రాజు, అరవింద్, రామకృష్ణ, అమరేశ్, సురేశ్, మహేశ్, రమేశ్, రఘు, కుమార్, శివ, నరేశ్ తదితరులు పాల్గొన్నారు. **– ఉస్మానియా యూనివర్సిటీ:**

## తైక్వాండో శిక్షణ ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగం



సర్టిఫికెట్లను అందజేస్తున్న బీఆర్ఎస్ యువనాయకుడు ముఠా జైసింహ

చిక్కడపల్లి, ఏప్రిల్ 15: తైక్వాండో శిక్షణ ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. గాంధీనగర్ జీహెచ్ఎంసీగ్రౌండ్ లో మంగళవారం గ్రేటర్ తైక్వాండో అకాడమీ హైదరాబాద్ అధ్యక్షుడు మాస్టర్ బి.కృష్ణ ఆధ్వర్యంలోని తైక్వాండో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ బహుమతులు అందజేసిన ముఖ్యఅతిథి బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, కార్పొరేటర్‌తో కలిసి ప్రదానం చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వినయ్ కుమా ర్ కోచ్‌లు సంజయ్, రఘు, మనిష్ యాదవ్, రాకేష్,

## గంజాయి స్వాధీనం.. నిందితుడి అరెస్ట్




రైల్వే పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ ఎస్ఎన్ జావెద్, ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 15: రైల్లో అక్రమంగా ఒడిశా నుంచి పూణేకు గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర నిందితుడిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. 4.50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రైల్వే పీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ జావెద్, ఇన్‌స్పెక్టర్ సాయిఈశ్వర్‌గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. ఒడిశా గజపతి జిల్లా చౌడంగాపూర్‌కు చెందిన బెంజమిన్ గమాంగో (31) వ్యవసాయ కూలీ. మూడు నెలల క్రితం తన తల్లి మరణించింది. పెద్ద కర్మ నిర్వహించించేందుకు డబ్బులు అవసర పడ్డాయి. దీంతో గంజాయి పుణేకు వెళ్లి విక్రయిస్తున్నాడు. దీంతో కూలీ పనులు మానేశాడు. ఈ నెల 14న ఉదయం 2 వేల చొప్పున 4.50కిలోల గంజాయిని కొనుగోలు చేసి ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కు వెళ్లాడు. అక్కడ నుంచి విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కి సికింద్రాబాద్‌కు చేరుకున్నాడు. కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పూణేకు వెళ్లేందుకు ప్లాట్ ఫారం పై వేచి ఉండగా తనిఖీలు చేపడుతున్న జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు 10వ నంబర్ ఫ్లాట్ ఫారంపై బ్యాగ్ అనుమానస్పదంగా ఉన్న నిందితుడిని తనిఖీలు చేయగా గంజాయిని గుర్తించారు. స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి మమాండ్‌కు తరలించారు. ఎస్ఐలు మాజీద్, సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.

### సమాజ సేవకులకు వార్డుల ప్రదానం

చిక్కడపల్లి, ఏప్రిల్ 15: తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో సేవలందించిన ప్రముఖులకు అవార్డులు ఇచ్చేందుకుగాను మ్యారేజ్ బ్యూరోస్ అవార్డ్సు లాంచింగ్ షెర్మనీ కార్యక్రమాన్ని ఆ సంస్థ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహాలు త్రుతగతిన చేయడంలో ముందుంటున్న మ్యారేజ్ బ్యూరో పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు. వివాహాలను కుదర్చడంతోపాటు వివిధ రంగాలలో సేవలందిస్తున వారిని గుర్తించి ఉత్తమ సేవ రత్న, శ్రమ శక్తి అవార్డులతో పాటు పలు అవార్డులతో సత్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మ్యారేజ్ బ్యూరోలో సేవలందిస్తున్న వారికి మ్యారేజ్ బ్యూరో రత్న అవార్డు అందజేసారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణగౌడ్, గడ్డమీది అనురాధగౌడ్, స్వరూప గౌడ్, భాగ్యమ్మ, రవీందర్ గౌడ్, ఈశ్వర్, శ్యామ్ ముదిరాజ్, మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### భర్తతో గొడవపడి అదృశ్యం

బొల్లారం, ఏప్రిల్ 15: ఆర్థిక సమస్యలతో భర్తతో గొడవపడి ఓ మహిళ తన కుమారుడిని తీసుకొని అదృశ్యమైన సంఘటన మంగళవారం బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై కల్పన తెలిపిన వివరాల ప్రకారం న్యూబోయిన్పల్లి ఇక్రిశాట్‌కాలనీకి చెందిన గట్ల రాఘవేంద్ర, అర్చన దంపతులకు కొడుకున్నాడు. ఇద్దరూ ప్రైవేట్ ఉద్యోగులు. ఈనెల 14న భర్త రాఘవేంద్రతో ఆర్థిక పరమైన సమస్యలతో గొడవపడి భార్య అర్చన(33) తన కుమారుడు (7)ను తీసుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. తిరిగి ఇంటికి రాలేదు. ఆమె ఫోన్ కూడా స్విచాఫ్ రావడంతో బంధువులను స్నేహితులను విచారించిన ఆచూకీ లభ్యం కాలేదు. భర్త రాఘవేంద్ర ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

### ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

చిక్కడపల్లి, ఏప్రిల్ 15: ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పద్మ కాలనీ పివిఆర్ స్టేట్ ప్లాట్ నంబర్ 101 లో పరశురాం (45) భార్య, ఇద్దరూ కుతుర్లతో కలిసి నివాసం ఉంటున్నాడు. జాబ్ లేకపోవడంతో గత కొంతకాలంగా రాపిడోలో టూ వీలర్ నడుపుతున్నాడు. మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పరుశురాం చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం స్కూలు నుంచి తిరిగి వచ్చిన కూతురు పరశురాం ఎంతకీ తలుపు తీయకపోవడంతో. తల్లికి సమాచారం అందించారు. వెంటనే ఇంటికి చేరుకున్న మృతుని భార్య తన బంధువుల సహాయంతో డోర్ బద్దలు కొట్టి చూడగా పరశురాం ఫ్యాన్ కు ఉరి వేసుకొని కనిపించాడు. పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు.. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రులకు తరలించారు. కాగా ఆర్థిక సమస్యలు కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. కేసును ఎస్సై అభిలాష్ దర్యాప్తు చేస్తున్నారు.

### తాళం బద్దలు కొట్టి చోరీ

చిక్కడపల్లి, ఏప్రిల్ 15: ఇంటికి ఉన్న తాళం బద్దలు కొట్టి చోరీకి పాల్పడిన సంఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో చోటు చేసుకుంది. చిక్కడపల్లి ఇన్స్పెక్టర్ రాజునాయక్ వివరాల ప్రకారం మంగళహాట్‌కు చెందిన శశి కుమార్ బాగ్లింగంపల్లిలోని ఎమ్ఐజీ –2 ఫ్లాట్ నంబర్ 9లో కార్యాలయాన్ని కొనసాగిస్తున్నాడు. సోమవారం యధావిధిగా తన ఆఫీస్‌కు తాళం వేసి ఇంటికి వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం తిరిగి తన ఆఫీసు కు వచ్చిన శశి కుమార్ తాళాలు బద్దలు కొట్టి డోర్ తీర్చుండడం కంగారుపడ్డాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. ఒక ల్యాప్టాప్, గ్యాస్ సిలిండర్, మూడు సిల్వర్ కాయిన్స్ చోరీకి గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మానవతా మూర్తులు పూలే దంపతులు



పూలే దంపతుల విగ్రహాల స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవులు, వి.హనుమంతరావు తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 15: గొప్ప మానవత మూర్తులు మహాత్మా జోతిబా, సావిత్రి బాయిపూలే అని బీసీ మేధావుల ఫోరం చైర్మన్ చిరంజీవులు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, పూలే దంపతుల విగ్రహాల వ్యవస్థాపక చైర్మన్ అయిలి వెంకన్న గౌడ్ అన్నారు. మంగళవారం జోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ప్రతిష్టించి ఘనంగా పూల మాలాలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలో పూలే దంపతుల విగ్రహాలను నెలకొల్పుతామని చెప్పారు. పూలే దంపతుల పోరాటం వలనే బలహీన వర్గాల వారికి విద్య అందుబాటులోకి వస్తుంది అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మేకపోతుల నరేందర్ గౌడ్, సుధగాని హరిశంకర్ గౌడ్, అల్లా రామక్రిష్ణ, యేలికట్టే విజయకుమార్ గౌడ్, ఎంవీ రమణ, అంబాల నారాయణ గౌడ్, దుర్గయ్య గౌడ్, నగేష్, ఎర్ర శ్రీహరి, ఒంగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### చిరుధాన్యాలతో పోషకాహారం తీసుకోవాలి



బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 15: అధిక పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ఆహారంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. మంగళవారం బోయిగూడలోని సున్నం బట్టి అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులందరిని పిలిచి తక్కువ ఖర్చుతో రాగులు, సజ్జలు, కొర్రలు, సామలు, జొన్నలు లాంటి మిల్లెట్స్ తో ఇంట్లోనే అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఎలా తయారు చేయాలో వివరించారు. అనంతరం వివిధ ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు సునీత, బాలసరస్వతి, ధనలక్ష్మి, స్వర్ణలత, తల్లుల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తాం




సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

చిక్కడపల్లి, ఏప్రిల్ 15: విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు అన్నారు. ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా 43వ మహాసభలు మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పైన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకుల బుద్ధి మారడం లేదని, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా విద్యపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. నాలుగేండ్ల నుంచి రూ.4,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయిబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయన్నారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తాం అని వారు హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తిరిగి లెనిన్, అశోక్ రెడ్డి ఎన్నికయ్యారు.

### బంగారు మైసమ్మ కల్యాణానికి ఆహ్వానం

సికింద్రాబాద్, ఏప్రిల్ 15: బంగారు మైసమ్మ ఆలయంలో జరిగే అమ్మ వారి కళ్యాణోత్సవానికి రావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వానం అందించారు ఆలయ కమిటీ సభ్యులు. ఆలయ చైర్మన్ గుర్రంపాడు పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి నివాసానికి చేరుకొని ఈ నెల 23వ తేదీన జరగనున్న బంగారు మైసమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేకల సారంగపాని, ఆలయ సభ్యులు శగబండి ప్రకాష్, సంగం జగదీశ్వర్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ నంది పురస్కారాల ప్రదానోత్సవం



పురస్కార గ్రహీతలతో ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ముషీరాబాద్, ఏప్రిల్ 15: శిఖరం ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో వివిధ రంగాల ప్రముఖులకు ఉగాది జాతీయ స్వర్ణ నంది పురస్కారాల ప్రధాన ఉత్సవం జరిగింది. త్యాగరాయ్ గాన సభలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొని రచయిత్రి ముక్తేవి భారతి, అంజనీ కుమారి, శారద, రమాదేవి, కృష్ణ మూర్తి ,పద్మా రెడ్డి, కళ్యాణి భవ్యసాయి, రజిత, చలపతి శాస్త్రిుల కు స్వర్ణ నంది పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, దైవజ్ఞ శర్మ, చక్రపాణి, పండిట్ అంజిబాబు, నాగేందర్, పద్మా రెడ్డి, శిఖరం ఆర్ట్స్ కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 27 న డాన్స్ ఫెస్టివల్

చిక్కడపల్లి, ఏప్రిల్ 15: స్ఫూర్తి మ్యూజిక్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో వరల్డ్ డాన్స్ డే (ప్రపంచ నృత్య దినోత్సవం) సందర్భాన్ని పురస్కరించుకొని– ఏప్రిల్ 27న డాన్స్ ఫెస్ట్ నునిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్, టి.వి. కొరియో గ్రాఫర్ ఇ.సూర్యతేజ సుబ్రాంత్ తెలిపారు. కూచిపూడి, భరతనాట్యం, కథక్, పేరిణి నాట్యం, దేశభక్తి, జానపద, సినిమా, వెస్టర్న్ డాన్స్ కళాకారుల నాట్య ప్రతిభను ప్రోత్సహించుటకొరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. 6 సంవత్సరాలనుంచి వయస్సు నుండి 60 సంవత్సరాల వయస్సు గల ఏ నాట్య కళాకారులైన ఈ డాన్స్ పెస్టివల్లో పాల్గొని వారి నాట్య ప్రతిభను ప్రదర్శింపవచ్చును. ఈ డాన్స్ పెస్టో నాట్య ప్రదర్శన ఇచ్చిన ప్రతీ నాట్య కళాకరులకు నటరాజు మెమోంటో, పార్టిసిపేషన్ సర్టిఫికెట్, గొల్ట్ మోడల్ (గొల్డ్ కోటేడ్) ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ డాన్స్ పెస్టో పాల్గొనదలచిన నాట్య కళాకారులు, వారి గురువులు, తల్లిదండ్రులు తేది 20 ఏప్రిల్ సెల్ 96523 47207 లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.